# ప్రత్యేక తపాలా కవర్ ఆవిష్కరణ

స్వాతంత్ర్య సమరయోధులు డా॥ సర్దార్ గౌతు లచ్చన్న గారి పై
ప్రత్యేక తపాలా కవర్ ఆవిష్కరణ సందర్భంగా ప్రత్యేక సంచిక



## 75 సంవత్సరాల స్వతంత్రభారత ఆజాదీ అమృత మహోత్సవం

మరియు

## జాతీయ తపాలా బిళ్ళల సేకరణ దినోత్సవం

సందర్భంగా



Azadi Ka Amrit Mahotsav

స్వాతంత్ర్య సమరయోధులు

## డా॥ సర్దార్ గౌతు లచ్చన్న గారి పై

ప్రత్యేక తపాలా కవర్ ఆవిష్కరించిన తపాలా శాఖవారికి
డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న అశేష అభిమానులందరూ
కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

### స్వాతంత్ర్య సమర యోధునిగా...

మహాత్మాగాంధీ గారు సాగిస్తున్న స్వాతంత్ర్య పోరాటంలో 1930 సం॥లో ప్రకటించిన ఉప్పు సత్యాగ్రహము ఉద్యమాన్ని అమలు పరుచుటకు గాను ఆనాటి గంజాం జిల్లా ఆంధ్రా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా॥ నారాయణ రావు (కోటబొమ్మాళి వాస్తవ్యులు) గారిచే మా స్వగ్రామమైన బారువాలోనే సత్యాగ్రహ శిబిరం ఏర్పాటు చేయడం, సముద్ర తీర ప్రాంతమైన బారువాకు చెందిన ఉప్పు నీరు ప్రాంతంలో ఉప్పు మడులు కట్టి ఉప్పు పండించి, పొట్లాలు కట్టించి బారువలోనే కాక జిల్లా అంతట పర్యటను సాగించి బహిరంగ సభలు జరపడం, ఉప్పు పొట్లాలు వేలం వేయడం జరిగింది. ఎక్సైజ్ చట్టం ఉల్లంఘించే దానికి ప్రారంభించిన ఉప్పుసత్యాగ్రహం దేశంలో పెద్ద సంచలనం కలిగించింది. అప్పట్లో సబ్ డివిజన్‌గా ఉన్న శ్రీకాకుళంలో ఆస్టిన్ అనే పేరు గల ఆంగ్లేయుడు ఉప్పు పొట్లాలు వేలంవేసుకుంటే పోయేదేమీ లేదని ఎన్ని సభలు పెట్టిన, ఉప్పుపొట్లాలు వేలం పాటలు నిషేధించలేదు. ఎవరినీ అరెస్ట్ చేయలేదు.

ఈ సమయంలో మహాత్మాగాంధీ గారు గుజరాత్ రాష్ట్రంలో గలదండి ఉప్పు కొఠాంరంల మీద దండయాత్ర ప్రకటించారు. ఆ ప్రకటన గంజాం జిల్లా ఆంధ్రా కాంగ్రెస్ నాయకులలో కలిగిన స్ఫూర్తితో దక్షిణ భారతదేశంలో ఒక పెద్ద ఉప్పు కొఠారం అయిన నౌపడ ఉప్పుకొఠారంలపై దాడి 1930 ఏప్రిల్ 20వ తేదీన జరుగుతుందని జిల్లా కాంగ్రెస్ నాయకులు జిల్లా మొత్తం మీద పర్యటనలు జరిపి వాల్‌పోస్టర్ల ద్వారా, బహిరంగ సభల ద్వారా పెద్ద సంచలన కలిగించారు. మహాత్మాగాంధీ గారు దండి సత్యాగ్రహ దాడి యాత్రలో అరెస్ట్ చేసి "యిరవాడ" చెరసాలకు పంపిస్తున్నారన్న వార్త దేశం నలుమూలలలో పెద్ద సంచలనం కలిగింది. నా స్వగ్రామమైన బారువాలో హర్తాళ్లు జరిపించి జిల్లా కాంగ్రెస్ నాయకులు పెద్ద బహిరంగసభ నిర్వహించారు. ఆ సందర్భంగా విదేశీ బట్టల దహన సంస్కార కార్యక్రమం కొనసాగినప్పుడు నాలో కూడా దేశభక్తి చైతన్యం కలిగినందువల్ల నేను తొడుక్కున్న చొక్కాతీసి ఆ విదేశీ బట్టల దహణం మంటలలో పడవేశాను.

### ఆంధ్రప్రదేశ్ ఏర్పాటులో...

1956 నవంబర్-1న ఆంధ్ర ప్రదేశ్‌రాష్ట్ర ఏర్పాటులోనూ లచ్చన్న భాగస్వామి అయ్యారు. ఇదే ఏడాది ఫిబ్రవరి-20న న్యూఢిల్లీలో ఆంధ్ర, తెలంగాణా నాయకుల మధ్య ఏర్పాటు చేసిన సమావేశంలో కుదిరిన పెద్ద మనుషుల ఒప్పందం (జెంటిల్‌మెన్ అగ్రిమెంట్ )లో లచ్చన్న కూడా సభ్యులే. ఈ ఒప్పందంలోఆంధ్ర నుంచి గౌతు లచ్చన్న, బెజవాడ గోపాలరెడ్డి, నీలం సంజీవరెడ్డి, అల్లూరి సత్యన్నారాయణ రాజు, తెలంగాణ తరపున బూర్గుల రామకృష్ణారావు, కెవి.రంగారెడ్డి, మర్రి చెన్నారెడ్డి, జెవి.నరసింగరావు సభ్యులుగా ఉన్నారు. రాష్ట్ర ప్రజల గుండెచప్పుడు... రైతులకు ఆపన్నహస్తం అందించే అన్నగా...కార్మికనేతగా...చిక్కోలు యోధునిగా సర్దార్ గౌతు లచ్చన్న చరిత్ర సృష్టించారు.



నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రారంభోత్సవంలో ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీతో ప్రతిపక్ష నాయకుని హెూదాలో లచ్చన్న



స్వాతంత్ర్య సమరయోధులు డా॥ సర్దార్ గౌతు లచ్చన్న గారి పై
ప్రత్యేక తపాలా కవర్ ఆవిష్కరణ సందర్భంగా ప్రత్యేక సంచిక

Azadi Ka Amrit Mahotsav

# మహనీయుని స్ఫూర్తి ప్రస్థానం...

**జ్ఞానధనులారా...సోదరులారా మనం చరిత్రను సృష్టించాం. మూడు పదులు కూడా నిండని ఓ యువస్వరం మార్మోగింది. విశాఖ సాగరతీరాన స్ఫూర్తి కెరటమై ఉప్పొంగింది. భారతావని స్వేచ్ఛావాయువులు పీల్చుకున్న 1947 ఆగస్టు- 15 సాయంత్రం వేళలో ఆంధ్రవిశ్వవిద్యాలయ ప్రాంగణంలో తన ప్రసంగ ఝురితో యువతను దీక్షాబద్ధులను చేసిన సమరసింహం సర్దార్ డాక్టర్ గౌతులచ్చన్న.**

## కార్మికనేతగా......

సర్దార్ పటేల్ నెలకొల్పిన ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌కు అనుబంధంగా ఆంధ్రరాష్ట్ర శాఖను నెలకొల్పారు. అలాగే విశాఖపట్నంలోని సింధియా షిప్‌యార్డు కార్మిక సంఘానికి అధ్యక్షునిగా సమ్మెనిర్వహించి ప్రప్రథమంగా షిప్‌యార్డు కార్మికులకు నెలసరి జీతాలస్కేల్సు, సర్వీసు గ్రేడ్స్ అమలుచేశారు. ఇక ఆనాడు మద్యపాన నిషేధచట్టంలో వృత్తులు పోగొట్టుకుని ఇబ్బందులు పడుతున్న వేలాది మంది కల్లుగీత కార్మికులను నేరస్థులుగా చిత్రీకరించి, వారిపై చేస్తున్న అరాచకాలపై లచ్చన్న సత్యాగ్రహాన్ని చేపట్టారు. ఆయనతో పాటు సుమారు 7వేలమంది జైలుకు వెళ్లారు. అలాగే శ్రీశైన, ఈడిగ, శెట్టిబలిజ, ఈత, గౌడకులాలను ఒకే తాటిపైకి తెచ్చి వారి సంక్షేమం కోసం అహర్నిశలూ శ్రమించారు.



ప్రధాన మంత్రి మొరార్జీదేశాయ్‌తో లచ్చన్న

## గురువుగా...మార్గదర్శిగా.....

సమరయోధునిగానే కాదు...ఎందరో యువ రాజకీయనేతలకు లచ్చన్న గురువు, మార్గదర్శి కూడా. ఆయన కుమారుడు శ్యామసుందర శివాజీకి తొలిగురువు లచ్చన్నగారే. తండ్రి బాటలోనే మూడు దశాబ్దాలుగా స్వచ్ఛత నిండిన రాజకీయ నాయకునిగా శివాజీ ముందుకు



కృష్ణాజిల్లా గుడివాడలో రైతు మహాసభ సందర్భంగా శ్రీ రంగాజీతో లచ్చన్న

## రాష్ట్ర మంత్రిగా...

మద్రాస్, కర్నూల్, హైదరాబాద్ శాసనసభ, శాసనమండలిలో 35 సంవత్సరాలు పాటు సభ్యునిగా ఉన్న లచ్చన్న టంగుటూరి ప్రకాశం, బెజవాడ గోపాలరెడ్డి మంత్రివర్గంలో మంత్రిగా పనిచేశారు. మొదటిసారిగా ఆంధ్రలో పి.డబ్ల్యూ.డి. శాఖను విద్యుచ్ఛక్తి శాఖను విభజించి, లచ్చన్నకు విద్యుత్ శాఖామంత్రి పదవి ఇచ్చారు. ఈ సమయంలోనే విద్యుత్తు మంత్రిగా ఉంటూ 1200 గ్రామాలకు విద్యుత్ వెలుగులను అందించారు. విద్యుత్‌కు సంబంధించి దరఖాస్తు వస్తే పార్టీ విచక్షణ లేకుండా లచ్చన్న ఆమోదించాడు.

సాగుతున్నారు. అలాగే కేంద్ర మంత్రిగా ఎదిగిన కింజరాపు ఎర్రన్నాయుడుకు లచ్చన్నగారే గురువు. ఎర్రన్నాయుడు పలుమార్లు ఇదే విషయాన్ని ప్రస్తావించారు. ఇక రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాలకు చెందిన రాజకీయనాయకులు లచ్చన్నగారి శిష్యబృందమే.

## శిష్యరత్నంగా......



1957 వెనుకబడిన తరగతుల మహాసభలోకేరళ ముఖ్యమంత్రి శంకర్, కర్ణాటక రాష్ట్రమంత్రి రాజయ్యతో లచ్చన్న

గురువుగానే కాదు...లచ్చన్న ఆదర్శ భావాలున్న శిష్యుడు కూడా. 1967లో జరిగిన జనరల్ ఎన్నికల్లో స్వతంత్ర పార్టీ అభ్యర్థిగా లోక్‌సభకు, శాసనసభకు లచ్చన్న ఎన్నికయ్యారు. ఆ సమయంలోనే చిత్తూరు లోక్‌సభ స్థానం నుంచి తన రాజకీయ గురువు ఆచార్య ఎన్‌జి.రంగా ఓడిపోయినందున లచ్చన్న తన లోక్‌సభ సభ్యత్వానికి రాజీనామా చేసి ఆచార్య రంగాను శ్రీకాకుళం లోక్‌సభ నియోజకవర్గం నుంచి పార్లమెంట్‌కు ఎన్నికయ్యేలా కీలక పాత్ర పోషించారు.

## రైతు బాంధవునిగా....

రైతు ఉద్యమ స్థాపకులు, అఖిల భారత కిసాన్ మహాసభ అధ్యక్షులు, రైతు బాధవుడు ఆచార్య రంగా గారి సమక్షంలో ఆంధ్రప్రదేశ్ కిసాన్‌సభ కార్యవర్గ సమావేశం విజయవాడలో జరిగినపుడు అప్పటి మద్రాసు శాసనసభ్యులు, లచ్చన్న గారి గురువు శ్రీ పుల్లెల శ్యాంసుందర్, లచ్చన్న చేసిన ప్రతిపాదన మేరకు ఆంధ్ర రాష్ట్రంలోని జమిందారీ రైతుల, ఇనాందారీ రైతుల, జిరాయితీ రైతుల హక్కుల పరిరక్షణకు మద్రాసు ప్రభుత్వం వెనువెంటనే చర్యలు




స్వతంత్ర భారతదేశ చివరి గవర్నర్ జనరల్ సి.రాజాజీ ప్రసంగాన్ని అనువదిస్తున్న లచ్చన్న

తీసుకోవాలని కోరుతూ అప్పటి ముఖ్యమంత్రి రాజగోపాలచారి, రెవెన్యూ మంత్రి టంగుటూరి ప్రకాశంగార్లకు మెమోరాండం తయారుచేసి అందజేయడానికి మహాయాత్ర చేపట్టారు. ఇచ్ఛాపురం నుంచి మద్రాసు వరకు1200 కి.మీ. పాదయాత్రను రంగా జన్మదినమైన నవంబరు 7, 1938న సుమారు 25 వేల మంది రైతాంగంలో మహాయాత్రను రంగా స్వయంగా ప్రారంభించారు. ఈ ఆంధ్రరాష్ట్ర రైతు రక్షణ యాత్రలో లచ్చన్న చివరి వరకూ పాల్గొని రైతు జన బాంధవునిగా నిలిచిపోయారు.

## వెనుకబడిన తరగతుల నాయకునిగా...

1930వ సంవత్సరము నుండి వెనుకబడిన వర్గాల ప్రజలు, వారి హక్కులను వారు సాధించుకునేందుకై దేశాభివృద్ధి కృషిలో తమ వంతు పాత్రను తాము నిర్వహించేందుకై, మానవ జాతిలో సమాన స్థాయి జీవన విధానం




భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, రాష్ట్ర ముఖ్యమంత్రి బెజవాడ గోపాలరెడ్డి, మంత్రివర్గం సభ్యులతో లచ్చన్న

లేని తమ పరిస్థితులను తాము తెలుసుకొని అభివృద్ధి చెందేందుకు, తమకు తాము నాయకులను తయారుచేసుకొని ముందుకు రావడానికి ప్రయత్నం ప్రారంభమైంది.

1949 సం॥లో గుంటూరులో ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల మహాసభ లచ్చన్న గారి అధ్యక్షతన జరిగింది. ఆ సభలో ఆంధ్ర రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంఘానికి లచ్చన్న అధ్యక్షునిగా ఎన్నుకోబడ్డారు. రాజ్యాంగ చట్టములో 15(4), 16(4) సూత్రాల ప్రకారం వెనుకబడిన తరగతులకు కల్పించబడిన రిజర్వేషన్లు, విద్య ఉద్యోగ రాయితీలు పూర్తిగా అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ తీర్మానాలు చేశారు.




అప్పటి ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావుతో



అప్పటి రాష్ట్రపతి శంకర్‌దయాళ్ శర్మ గారితో



అప్పటి ముఖ్యమంత్రి బెజవాడ గోపాలరెడ్డి గారితో



రైతు బందు ప్రధాని చౌదరి చరణ్ సింగ్‌తో



అప్పటి ప్రధాని అటల్ బిహారి వాజ్‌పాయితో

भारतीय डाक
Indian Post



**75 సంవత్సరాల స్వతంత్రభారత ఆజాదీ అమృత మహోత్సవం కార్యక్రమంలో భాగంగా స్వాతంత్ర్య సమరయోధులు డా॥ సర్దార్ గౌతు లచ్చన్న గారిని గుర్తించి కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రత్యేక తపాలా బిళ్ళ మరియు తపాలా కవర్ ఆవిష్కరణ చేసిన భారత తపాలా సంస్థకు మా ప్రత్యేక ధన్యవాదములు**

ఆంధ్రా యునివర్సిటి డాక్టరేట్



- 1997 వ సం॥లో ఆంధ్ర విశ్వ విద్యాలయం డాక్టరేట్ ప్రదానం.
- 1999 వ సం॥లో నాగార్జున విశ్వ విద్యాలయం చాన్సలర్ - గవర్నర్ శ్రీ రంగరాజన్ చేతులమీదుగా డాక్టరేట్ ప్రదానం



ఆచార్య నాగార్జున యునివర్సిటి డాక్టరేట్



# స్వాతంత్ర్య సమరయోధులు డా॥ సర్దార్ గౌతు లచ్చన్న గారి పై ప్రత్యేక తపాలా కవర్ ఆవిష్కరణ సందర్భంగా ప్రత్యేక సంచిక

Azadi Ka Amrit Mahotsav



## గౌతు లచ్చన్న సాగించిన మహాప్రస్థానంలో అనేక మైలు రాళ్ళు - ఉద్యమాల సవాళ్ళు

**గౌతు లచ్చన్న జీవితం వడ్డించిన విస్తరికాదు. వెనుకబడిన తరగతుల కుటుంబంలో అష్టమ సంతానంగా పుట్టి, అష్టకష్టాలు పడి, తిండి గడవక, చదువు సాగక, బతుకుదారిలో పల్లేరుల్ని తొక్కుకుంటూ, సామాజికమైన ఆర్థికమైన అవరోధాలను దాటుకుంటూ పయనం సాగించారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొనడంతో స్వాతంత్ర్య సమర బాటలో ప్రవేశించారు. అక్కడి నుంచి ఆయన దిశమారింది. స్వాతంత్రేచ్ఛతో పాటు బడుగువర్గాల అభ్యున్నతి లక్ష్యంగా మారింది. అక్కడి నుంచి చివరి శ్వాస వరకు ఆయన వెనుతిరిగి చూడలేదు.**

| | | |
|---|---|---|
| ఆగస్టు 16, 1909 | : | శ్రీ గౌతు చిట్టెయ్య, రాజమ్మ దంపతుల అష్టమ సంతానంగా శ్రీకాకుళం జిల్లా బారువ గ్రామంలో జననం. |
| 1916 | : | అక్షరాభ్యాసం |
| 1921 - 23 | : | బారువలోని హయ్యర్ ఎలిమెంటరీ స్కూలులో విద్యాభ్యాసం |
| 1930 | : | శ్రీకాకుళం హైస్కూలు నుండి యస్.యస్.ఎల్.సి. ఉత్తీర్ణత |
| ఏప్రియల్ 21 | : | శ్రీకాకుళం జిల్లా నౌపడాలో జరిగిన ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని అరెస్టు కావడం ద్వారా స్వాతంత్ర్యసమరంలో ప్రవేశం. టెక్కలి, నరసన్నపేట, జైళ్లలో 50 రోజుల రిమాండు, బరంపురం జైలులో నెలరోజుల శిక్ష. |
| 1931 | : | బారువలో సత్యాగ్రహ శిబిరం ఏర్పాటు, సోంపేట, ఇచ్ఛాపురం తాలూకాలలో కల్లుకొట్లు, విదేశీ వస్తు దుకాణా వద్ద పికెట్టింగ్‌ల నిర్వహణ. బరంపురం, కాకినాడలలో కాంగ్రెస్ సేవాదళ్ శిబిరాలలో శిక్షణ. |
| 1932 | : | శాసనోల్లంఘన ఉద్యమంలో భాగంగా బారువలో సత్యాగ్రహ శిబిరం ఏర్పాటు. కాంగ్రెస్ జండాల ప్రతిష్టాపన - పోలీసుల లాఠీ చార్జి. రాజమండ్రిలో ఆరుమాసాల జైలుశిక్ష, జైలులో బెంగాలు విప్లవకారులతో పరిచయం. |
| నవంబరు 7, 1933 | : | ఆచార్య రంగాతో తొలిపరిచయం. విప్లవ వీరులను కలిసేందుకు ఒరిస్సా, బెంగాలు రాష్ట్రాల పర్యటన. |
| ఫిబ్రవరి 19, 1935 | : | గుంటూరులో ఏర్పడిన ఆంధ్ర కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ కార్యవర్గ సభ్యునిగా ఎన్నిక. ఉత్తర విశాఖ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా ఎన్నిక. |
| 1935-37 | : | నిడుబ్రోలులో ఆచార్య రంగాచే నిర్వహించబడిన రామానీడు వేసంగి రైతాంగ విద్యాలయంలో ఆరు మాసాల శిక్షణ. |
| 1936 | : | న్యాయవతి నారాయణమూర్తి, పుల్లెల శ్యామసుందరరావుల నాయకత్వంలో పర్లాకిమిడి నుంచి ఛత్రిపూర్ వరకు రైతు రక్షణయాత్ర నిర్వహణ. |
| 1936-51 | : | అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఎ.ఐ.సి.సి.) సభ్యత్వం |
| 1937 | : | టెక్కలి నియోజకవర్గం నుండి మద్రాస్ రాష్ట్రశాసన సభకు గురువు శ్రీ పుల్లెల శ్యామసుందరరావు ఎన్నికకు అవిరళ కృషి. |
| 1937-38 | : | శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌తో ఆంధ్ర రాష్ట్రపర్యటన |
| ఆగస్టు 27, 1938 | : | 45 రోజులపాటు ఇచ్ఛాపురం నుండి మద్రాసు వరకు 700 మైళ్ళదూరం కాలినడకన సాగిన రైతుయాత్ర అనంతరం నాటి మద్రాసు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రాజగోపాలాచారికి విజ్ఞాపన పత్రం సమర్పణ. నాటి కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు స్వర్గీయ కొమ్మారెడ్డి సత్యనారాయణ నాయకత్వంలో సాగిన ఈ చారిత్రాత్మక రైతు యాత్రలో కీలకపాత్ర నిర్వహణ. తండ్రి శ్రీ చిట్టెయ్య మరణం. బారువ పంచాయితీ అధ్యక్షునిగా ఎన్నిక. |
| 1939 | : | నేతాజీ సుభాస్ చంద్రబోస్ స్థాపించిన ఫార్వర్డు బ్లాక్‌లో చేరిక. బోసు దక్షిణభారత పర్యటనలో అనుసరణ. |
| 1940 | : | నిషేధ ఉత్తర్వులను ఉల్లంఘించి పలాసలో ఒకటిన్నర లక్షల ప్రజల సమక్షంలో అఖిల భారత కిసాన్ సభ నిర్వహణ, ఈ మహాసభ ఆహ్వానసంఘ ప్రధాన కార్యదర్శిగా విశేషకృషి. |
| మే 1940-43 | : | అజ్ఞాతవాసంలో ఉండి స్వరాజ్య సమర నిర్వహణ క్విట్ ఇండియా ఉద్యమంలో కీలకపాత్ర రహస్యం "రణభేరి" ప్రతిక సంపాదకత్వం బ్రిటీష్ ప్రభుత్వంచే "పట్టుకుంటే పదివేలు" ప్రకటన "కనిపిస్తే కాల్చివేత"కు ఉత్తర్వులు. |
| 1943 | : | రాజమండ్రిలో అనుకోని విధంగా అరెస్టు కావడం |
| 1943-45 | : | అల్లిపురం, కన్ననూర్, తంజావూరు, రాయవెల్లూరులలో కారాగారవాసం |
| 1945 | : | ఏలూరులో ఇండియన్ నేషనల్ ఆర్మీవీరులకు సన్మాన కార్యక్రమం నిర్వహణ. ఆంధ్ర కాంగ్రెస్ కమిటి సహాయ కార్యదర్శిగా కాంగ్రెస్ సేవాదళ్, కార్మిక విభాగాల నిర్వాహణ. పలాసలో మూడు నెలలు కాంగ్రెస్ సేవాదళ్ ఆఫీసర్లు శిక్షణాశిబిరం నిర్వహణ. |
| 1946 | : | ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సహాయ కార్యదర్శిగా ఎన్నిక ఉత్తర విశాఖ జిల్లా కాంగ్రెస్ సంఘం అధ్యక్షునిగా ఎన్నిక. |
| ఆగస్టు 12, 1947 | : | ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐ.యన్.టి.యు.సి) ఆంధ్ర విభాగం స్థాపన, అధ్యక్షునిగా ఎన్నిక. |
| 1947-52 | : | ఐ.యన్.టి.యు.సి. ఆంధ్ర విభాగానికి అధ్యక్షునిగా కార్మికోద్యమంలో ప్రముఖ పాత్ర నిర్వహణ. |
| ఆగస్టు 1948 | : | శ్రీమతి యశోదాదేవితో వివాహం. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సహాయకార్యదర్శిగా ఎన్నిక. విశాఖపట్నం సింధియా షిప్ బిల్డింగ్ లేబరు యూనియన్ అధ్యక్షునిగా కార్మికుల హక్కుల కోసం పోరాటం. విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాల కార్మిక నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా మద్రాసు రాష్ట్ర శాసనసభకు ఎన్నిక. |
| 1949 | : | విశాఖపట్నం సింధియా కంపెనీచే నిర్మించబడిన మూడవ ఓడను జలప్రవేశం చేయించడం (మొదటి, రెండవ ఓడలను జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ పటేల్ జలప్రవేశం చేయించారు). |
| 1949-52 | : | ఐ.యన్.టి.యు.సి.జాతీయ కమిటీ ఉపాధ్యక్షునిగా కార్మిక ఉద్యమాలలో చురుకుగా పాల్గొనడం. |
| 1951 | : | కృషికార్ లోక్‌పార్టీ సహాయ కార్యదర్శిగా ఎన్నిక |
| 1952 | : | సోంపేట నియోజకవర్గం నుండి కృషికార్ లోక్‌పార్టీ అభ్యర్థిగా మద్రాసు రాష్ట్ర శాసనసభకు ఎన్నిక, మద్రాసు అసెంబ్లీలో కె.యల్.పి. నాయకునిగా ఎన్నిక. గుంటూరులో జరిగిన ఆంధ్రరాష్ట్ర వెనుకబడిన తరగతుల ప్రథమ మహాసభకు అధ్యక్షత, ఆంధ్రరాష్ట్ర వెనుకబడిన తరగతుల సంఘం అధ్యక్షనిగా ఎన్నిక. భీమవరంలో జరిగిన ప్రధమ ఆంధ్రరాష్ట్ర గీత పారిశ్రామిక మహాసభకు అధ్యక్షత. రాష్ట్ర గీత పారిశ్రామిక సంఘాధ్యక్షులుగా ఎన్నిక. |
| 1953 | : | ఆంధ్ర రాష్ట్రావతరణ సందర్భంగా ఆంధ్ర ప్రాంతానికి రావలసిన ఆస్తుల విభజన కమిటీ సభ్యత్వం. |
| నవంబరు 7, 1953 | : | ప్రకాశం మంత్రివర్గంలో వ్యవసాయ, కార్మిక శాఖామంత్రిగా చేరిక. |
| జనవరి 1954 | : | రాజధాని వివాదంపై మంత్రి పదవికి రాజీనామా, భార్య శ్రీమతి యశోదాదేవితో కలిసి గీత కార్మికుల సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమనిర్వహణ ప్రకాశం మంత్రి వర్గంపై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదన. తల్లి శ్రీమతి రాజమ్మ మరణం. |
| 1955 | : | సోంపేట నియోజకవర్గం నుండి ఆంధ్రరాష్ట్ర శాసనసభకు ఎన్నిక |
| 1955-56 | : | గోపాలరెడ్డి మంత్రివర్గంలో విద్యుచ్ఛక్తి, కార్మిక, సాంఘిక సంక్షేమ శాఖలమంత్రిగా బహుముఖ కృషి. |
| ఫిబ్రవరి 20, 1956 | : | ఆంధ్రప్రదేశ్ అవతరణకు దారితీసిన పెద్దమనుషుల ఒప్పందంపై సంతకం. |
| ఫిబ్రవరి 1956 | : | కాంగ్రెసుకు రాజీనామా, చెన్నారెడ్డితోకలసి డెమాక్రాటిక్ ఫ్రంట్ ఏర్పాటు. ఆంధ్రప్రదేశ్‌లో స్వతంత్రపార్టీ నిర్మాణం. రాష్ట్ర స్వతంత్రపార్టీ ఉపాధ్యక్షునిగా ఎన్నిక. |
| 1959-72 | : | స్వతంత్రపార్టీ కేంద్ర కార్యవర్గ సభ్యత్వం |
| 1960 | : | 'బహుజన' పత్రిక ప్రారంభం |
| 1961 | : | మీరట్‌లో జరిగిన స్వతంత్ర పార్టీ జాతీయ మహాసభలో వెనకబడిన తరగతుల సంక్షేమానికి ప్రతిపాదనలను ఆమోదింపచేయడం. |
| 1962 | : | స్వతంత్రపార్టీ అభ్యర్థిగా ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఎన్నిక. |
| 1965 | : | అదనపు భూమి శిస్తుకు వ్యతిరేకంగా సత్యాగ్రహ ఉద్యమాలు నడిపి సుప్రీంకోర్టు ద్వారా దాన్ని రద్దు చేయించడం. |
| 1967 | : | స్వతంత్రపార్టీ అభ్యర్థిగా శ్రీకాకుళం నియోజకవర్గం నుండి లోక్‌సభకు, సోంపేట నియోజకవర్గం నుండి రాష్ట్ర శాసనసభకు ఒకేసారి ఎన్నిక లోక్ సభ సభ్యత్వానికి రాజీనామా చేసి ఆ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలలో గురువు ఆచార్య రంగాను గెలిపించడం. |
| 1967-71 | : | ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ప్రతిపక్ష నాయకునిగా, పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ అధ్యక్షునిగా ప్రముఖ పాత్ర నిర్వహణ. |
| 1969 | : | అనకాపల్లిలో షష్ఠిపూర్తి మహెూత్సవం. |
| 1972-73 | : | ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఉద్యమనాయకత్వం శాసన మండలి సభ్యత్వానికి రాజీనామా |
| 1974 | : | జయప్రకాష్ నారాయణ ఉద్యమ సన్నాహక సమితి రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షునిగా ఎన్నిక |
| 1975 | : | శ్రీ జయప్రకాష్ నారాయణ, తెన్నేటి విశ్వనాధంలతో కలసి ఆంధ్రరాష్ట్ర పర్యటన |
| జూన్ 26, 1975-77 | : | అత్యవసర పరిస్థితి విధింపు. 19 నెలల కారాగారవాసం |
| 1977 | : | ఆంధ్రప్రదేశ్‌లో జనతాపార్టీ నిర్మాణంలో కీలకపాత్ర |
| 1978 | : | సోంపేట నియోజకవర్గం నుండి జనతాపార్టీ అభ్యర్థిగా రాష్ట్ర శాసనసభకు ప్రతిపక్ష నాయకునిగి ఎన్నిక |
| 1979 | : | లోక్‌దళ్ పార్టీ ఆంధ్రప్రదేశ్ విభాగానికి అధ్యక్షునిగా ఎన్నిక |
| ఆగస్టు 16, 1982 | : | నెల్లూరులో 73వ జన్మదిన మహోత్సవం నిర్వాహణ. అభినందన సంచిక ప్రచురణ. ఆంధ్రప్రదేశ్ సోషల్ అండ్ ఎకనామిక్ వెల్‌ఫేర్ ట్రస్టు ఏర్పాటు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతో రాష్ట్రంలో కాంగ్రేసేతర ప్రతిపక్షాల సయోధ్యకు కృషి. |
| 1983 | : | 'మహాజన' వారపత్రిక ప్రారంభం. |
| ఏప్రియల్ 1983 | : | లోక్‌దళ్ ఆంధ్రప్రదేశ్ విభాగం రద్దు |
| 1984 | : | ఆంధ్రప్రదేశ్ హరిజన గిరిజన వెనుకబడిన అల్ప సంఖ్యాక వర్గాల పార్టీ ఏర్పాటు |
| 1985 | : | స్వర్గీయ కర్పూరీ ఠాకూర్‌తో కలసి జాతీయ స్థాయిలో లోక్‌దళ్‌పార్టీ సమైక్యతకు చేసిన ప్రయత్నాలు విఫలం కావడంతో 'ఆంధ్రప్రదేశ్ లోక్‌దళ్' అనే ప్రత్యేకపార్టీ ఏర్పాటు. పార్టీకి అధ్యక్షునిగా ఎన్నిక. |
| 1986 | : | తిరుపతిలో జరిగిన ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల మహాసభలో "ఆచార్య" బిరుదు ప్రదానం |
| 1986-88 | : | ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంఘం ఆధ్వర్యంలో వెనకబడిన తరగతుల హక్కుల పరిరక్షణకు ఉద్యమ నిర్వహణ |
| 1988 | : | ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలకు మూడవ ప్రత్యామ్నాయంగా సి.పి.ఐ. ఆంధ్రప్రదేశ్ లోక్‌దళ్, రిపబ్లికన్ పార్టీ, యమ్.సి.పి.ఐ.లతో ఏర్పడిన వామపక్ష ప్రజాస్వామ్య సంఘటనకు నాయకత్వం. |
| ఆగస్టు 1989 | : | గుంటూరులో 81వ జన్మదినమహెూత్సవం, పౌర సన్మానం, అభినందన సంచిక ప్రచురణ |
| ఫిబ్రవరి 1, 1990 | : | భారత ఉపప్రధాని శ్రీ దేవీలాల్ సమక్షంలో విశాఖపట్నంలో తన నాయకత్వంలో గల ఆంధ్రప్రదేశ్ లోక్‌దళ్ పార్టీని జనతాదళ్‌లో విలీనం చేయడం. |
| మే 5, 1990 | : | రాజమండ్రిలో అరవై సంవత్సరాల ప్రజాసేవా షష్ఠిబ్దిమహెూత్సవం, ప్రముఖుల సమక్షంలో వైభవంగా నిర్వహణ. "నీరాజనం" అభినందన సంచిక ప్రచురణ. శ్రీ వంగపండు అప్పలస్వామి రాసిన "సర్దార్ గౌతు లచ్చన్న జీవిత చరిత్ర" గ్రంథావిష్కరణ |
| ఆగస్టు 1991 | : | 84వ జన్మదిన "సహస్ర చంద్రదర్శనం"గా జరుపబడింది |
| 1993-94 | : | బి.యస్.పి. పార్టీలో చేరటం విరమించటం |
| మార్చి 1996 | : | ధర్మపత్ని శ్రీమతి యశోదాదేవి నిర్యాణం |
| ఆగస్టు 1997 | : | ఆంధ్ర విశ్వవిద్యాలయం వారిచే గౌరవ డాక్టరేట్ ప్రదానం. హైదరాబాద్ "గ్లో" సంస్థ స్థాపన |
| ఏప్రిల్ 19, 2006 | : | సర్దార్ గౌతు లచ్చన్న నిర్యాణం. |
| ఆగస్టు 18, 2009 | : | హైదరాబాద్ రవీంద్రభారతిలో గౌతు లచ్చన్నగారి శతజయంతి ఉత్సవాలు అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి అధ్యక్షతన ఒక సంవత్సరం కాలంపాటు నిర్వహించారు |
| ఆగస్టు 16, 2014 | : | గౌతు లచ్చన్న గారి 106వ జయంతి ఉత్సవాలను శ్రీకాకుళం జిల్లాలో అధికారికంగా నిర్వహించుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీ.వో. జారీచేసింది. |
| సెప్టెంబర్ 10, 2015 | : | తోటపల్లి రిజర్వాయర్‌కు గౌతు లచ్చన్నగారి పేరు నామకరణం చేస్తున్న గౌ॥ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు. |



# స్వాతంత్ర్య సమరయోధులు డా॥ సర్దార్ గౌతు లచ్చన్న గారి పై ప్రత్యేక తపాలా కవర్ ఆవిష్కరణ సందర్భంగా ప్రత్యేక సంచిక

Azadi Ka Amrit Mahotsav

## ఇప్పటికే ప్రతిష్ఠించిన విగ్రహాలు



బారువ | చీరాల | దుగానపుట్టిక | ఈపురుపాలెం | గుంటూరు | హరిపురం | కంచిలి | కణితి ఆర్.హెచ్.కాలనీ



కిమ్స్ హాస్పిటల్, శ్రీకాకుళం | కొతవరం | మచిలీపట్నం | మైలవరం | మందస | మంగళగిరి | పరవాడ | రాజమండ్రి



రాజుపురం | సర్దార్ ఘాట్, సోంపేట | సర్దార్ నెస్ట్, కణితి | షీలానగర్, విశాఖ | సోంపేట | శ్రీకాకుళం | విజయవాడ | జడ్జికోర్టు, విశాఖ

## సోంపేటలో నిర్మితమైన సర్దార్ ఘాట్











## గౌతు లచ్చన్న బలహీన వర్గాల సంస్థ అమలుచేస్తున్న కార్యక్రమాలు



నాట్స్ మరియు గ్లో సంయుక్త కార్యక్రమాలు



గ్రామీణ ప్రాంతాల్లో ఆర్.ఓ. ప్లాంట్స్



పచ్చదనం పెంపొందించుటకు మొక్కల పంపిణీ





అగ్నిప్రమాద బాధితులకు దుప్పట్లు పంపిణీ



రహదారి భద్రత మరియు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన







శ్రవణం, వినికిడి సమస్యలపై అవగాహన



మహిళా సాధికారిత కోసం కుట్టుమిషన్ల పంపిణీ





రక్తదాన శిబిరాలు



పాఠశాల దత్తత మరియు అభివృద్ధి

## గౌతు లచ్చన్న గారి మార్గదర్శకంలో వారి ఆశయాల స్ఫూర్తిగా సాగిస్తున్న సంస్థలు

GLOW
స్వచ్ఛంద సేవా సంస్థ

కావ్య ఎవిన్యూస్ ఎల్.ఎల్.పి.

Sardar Nest
కన్‌స్ట్రక్షన్ కంపెనీ

Sardar Power Pvt Ltd
A Power Generation Company
పవర్ జనరేషన్ యూనిట్

Scientia Soft Tech Pvt. Ltd
సాఫ్ట్‌వేర్ కంపెనీ

ANURADHA AUTO
A Freedom fighter's Enterprise

Sireesha Petroleum
IndianOil

Sardar Petroleum

Kaluvamma Filling Station

పెట్రోలియం ప్రొడక్ట్స్


**గౌతు లచ్చన్న బలహీన వర్గాల సంస్థ (గ్లో)**

7-5-64, ప్లాట్ నెం.48, పాండురంగాపురం, విశాఖపట్నం-530003.

ఫోన్ : 9490690483, web : ww.glowfoundations.com, e-mail : contact@glowfoundations.com